# మంత్రి పువ్వాడకు సీఎం కేసీఆర్ ఫోన్

## గోదావరి వరద ఉధృతిపై మంత్రిని అడిగి తెలుసుకున్న సీఎం కేసీఆర్



**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం పెరుగుతుండటంతో ఆయా పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పువ్వాడ అజయ్ కుమార్‌కి ఫోన్ చేసి పరిస్థితిని వాకోబు చేశారు. వరద ప్రవాహ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, అర్ధ రాత్రిళ్లు సైతం పరిస్థితిని సమీక్షించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఉన్న రక్షణ, సహాయక సౌకర్యాలు వినియోగించి ఎక్కడ కూడా ప్రాణ, నష్టం అస్థి నష్టం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న మంపు గ్రామాలు, సహాయక చర్యలను సీఎం కేసీఆర్‌కి మంత్రి పువ్వాడ వివరించారు. దుమ్ముగూడెం వద్ద వరద ప్రవాహం తీవ్ర స్థాయిలో ఉన్నప్పటికీ, ఏక్కడ ఎలాంటి ఇబ్బంది కలగలేదని, జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉందని, ఇప్పటికే చాలా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, వారందరికీ ఆహారం, త్రాగునీరు, ఇతర వసతులు కల్పించామని వివరించారు..

keratam.in

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

శనివారం, 22 జూలై 2023



# గోదావరి వరదలను సమర్ధంగా ఎదుర్కోవాలి..

- పూర్తిగా తగ్గే వరకు అధికారులెవరూ విశ్రమించొద్దు..
- లోతట్టు బాధితులను పునరావాస కేంద్రాలకు తక్షణమే తరలించాలి.
- వారికి భోజనం, వైద్యం, త్రాగునీరు, వసతి ఏర్పాటు చేయాలి.
- అధికారులు, సిబ్బంది గతం కంటే ఇంకా అప్రమత్తంగా ఉండాలి..
- ప్రాణ నష్టం, అస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలి.
- జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

గోదావరి వరదల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కునేందుకు అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు సూచించారు. గోదావరి వరదల నేపథ్యంలో మంత్రి పువ్వాడ శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి పై నుండి వరద ఉదృతి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, వరద ఉదృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు వల్ల గోదావరి ఉదృతితో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని ప్రజలు రాకపోకలు చేయకుండా నియంత్రణ చేయాలని, లోతట్టు రహదారుల వద్ద బ్యారికెడ్ లు ఎర్పాటు చేసి, ప్రమాద హెచ్చరికలు ఎర్పాటు చేసి వచ్చే రెండు నెలలు ఇదే పరిస్థితిని కొనసాగించాలని కోరారు. గోదావరి ప్రవాహ ప్రాంతాల్లో ప్రజలు ఎవరు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ప్రజలకు తెలపాలని సూచించారు. ముక్యంగా రాత్రి వేళల్లో బయటకు రావడం ప్రమాదకరమని, ప్రజలు రాత్రి వేళల్లో బయటి రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. అత్యవసర సేవలకు తప్పనిసరిగా %చీణ=ఖీ% బృందాల సేవలను వినియోగించుకోవాలని,



జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రస్తుతానికి ఉదృతి తగ్గుముఖం పడుతున్నప్పటికి విశ్రాంతి తీసుకోవద్దని అధికారులు అన్ని సందర్భాల్లో సిద్దంగా ఉండాలని, ప్రస్తుతం అన్ని ప్రాజెక్ట్స్ నిండు కుండలా మారాయని, ఎక్కడ ఏ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేసిన అవి గోదావరిలోకే వచ్చి చేరుతాయి కాబట్టి అధికారులు అప్రమత్తం గా ఉండాలన్నారు. ఇక్కడ కూడా ప్రాణ నష్టం, అస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు కృష్ణఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, %×+% చంద్ర శేఖర్ రెడ్డి లకు మంత్రి పువ్వాడ సూచనలు చేశారు. అదనపు పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని, ముంపునకు గురయ్యే ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా చేపట్టాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ %హాజు% కి ఆదేశించారు. ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, పునరావాస కేంద్రాల్లో గత సంవత్సరం చేసిన విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సహాయార్థం హెలికాప్టర్ ద్వారా తరలించేందుకు మొత్తం మూడు హెలిప్యాడ్ లు సిద్దం చేయాలని, అందుకు తగు ఎర్పాటు చేయాలన్నారు. ఇక్కడే బసచేస్తా అని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తానని, అధికారులు ఎవరికి కేటాయించిన పని వారు చేయాలని కోరారు. అనంతరం గోదావరి కరకట్ట వద్ద నీటి ఉదృతిని పరిశీలించి మీడియా తో మాట్లాడారు. సమీక్షలో వరదల ప్రత్యేక అధికారులు కృష్ణ ఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పి వినీత్, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పి పరితోష్ పంకజ్ అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లను దర్శించుకున్న మంత్రి పువ్వాడ

భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ రమాదేవి అధ్వర్యంలో అర్చకులు, ఆలయ అధికారులు మంత్రి పువ్వాడ ను ఆలయ సంప్రదాయాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రార్ధించారు. అనంతరం స్వామి వారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదంను మంత్రి పువ్వాడ కు అందచేశారు.



## అధికారులు సిబ్బంది గతం కంటే ఇంకా

# అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు బాధితులను పునరావస కేంద్రాలకు తక్షణమే తరలించాలి
- ప్రాణా నష్టం ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలి
- వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- గోదావరి వరదల ఉన్నత స్థాయి సమీక్ష
- తెలంగాణ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

అధికారులు సిబ్బంది గతం కంటే ఇంకా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు బాధితులను పునరావస కేంద్రాలకు తక్షణమే తరలించాలని, ప్రాణా నష్టం ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలని, వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గోదావరి వరదలపై సమీక్ష సమావేశం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రంగా అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇతర ప్రాంత ప్రజలు బయటికి రాకుండా ఎక్కడి వారు అక్కడే ఉండాలని అనవసరంగా బయటకి రాకుండా ఉండాలన్నారు. సహాసకృత్యాలు చేయడం చేపల వేటకు వెళ్లడం అనవసరంగా రోడ్లపైకి రావడం సరికాదని సూచించారు ఎక్కడి వారు అక్కడే ఉండాలని కోరారు. గత అనుభవాల దృష్టి వరదలపై మాకు అంచనా



ఉన్నదని ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే ఊహలతో ఉన్నామని అధికారులు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రజలు సమన్వయం పాటించి ఎక్కడి వారు అక్కడే ఉండాలన్నారు. ప్రజల అవసరాలకు కోసం 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గోదావరి వరదలు వచ్చే గ్రామాలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మందులు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు విషపు జంతువుల వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు.






## వరదల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు
- 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గోదావరి వరదల పట్ల అధికారుల అప్రమత్తంగా ఉండాలని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించడం జరిగిందన్నారు. గోదావరి వరదల పట్ల అధికారుల ప్రమాదంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వరద ఉధృతిని అంచనా వేస్తూ జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. గోదావరి వరదల పట్ల ప్రజలు కూడా ప్రమోత్తంగా ఉండాలని ఎవరూ కూడా వరద ఉధృతలోకి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో రోగులకు అవసరమయ్యే మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని వర్షాకాలం సీజన్లు సిబ్బంది స్థానికంగా ఉంటూ రోగులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. తొలిత కొండాపురం బ్రిడ్జి పైనుండి నీటి ప్రవాహాన్ని పరిశీలించడం జరిగింది.





# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రేగా కాంతారావు

**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

వైద్య రంగానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబుతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ గోదావరి వరదల నేపథ్యంలో ఆదివాసి గిరిజన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా హాస్పటల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రసూతి, నవజాత సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 33 జిల్లాలకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రకాల



వైద్య సేవలు ఉండాలని సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. వైద్యం పేదలకు ప్రభుత్వాసుపత్రులలో ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని కలిసి హాస్పిటల్‌కి కావలసిన అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. పోస్టుమార్టం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడేవారని ఇక్కడే నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా హాస్పటల్లో ల్యాబ్ సౌకర్యం ఆపరేషన్ థియేటర్‌ను కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్ని సౌకర్యాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.



## ఈ సారైనా ఎమ్మెల్యే ఇచ్చిన హామీ

# నిలబెట్టుకోవాలి

- పునరావాస కేంద్రంలో ఉన్న భాదితులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- భాదితులకు స్వయంగా భోజనం వడ్డించిన కామేష్



శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం పట్టణ పరిధిలోని పాతకొత్త గూడెం పునరావాస కేంద్రంలో ఉన్న భాదితులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి భాదితులకు స్వయంగా భోజనం వడ్డించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివాసముంటున్న వారి ఇండ్లు శిథిలావస్థకు చేరాయని నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలే ప్రమాదం ఉండటంతో వారిని పునరావాస కేంద్రంలో ఉంచారని గత రెండు సంవత్సరాల క్రిందట కూడా ఇదే వర్షాకాలంలో భాదితులందరూ ఇళ్ళ నుండి బయటకు వెళ్ళమని ఇండ్లలోనే ఉండగా ఎమ్మెల్యే వచ్చి రెండు నెలల్లో ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని గుర్తుచేశారు. ఈసారైనా భాదితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు గుడివాడ రాజేందర్, సందేల సందీప్, తాటిపాముల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.






## గడప గడపకు గడల

# కార్యక్రమం వాయిదా..

- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడ్డ కార్యక్రమం
- కార్యక్రమ పునః ప్రారంభ వివరాలు త్వరలో ప్రకటిస్తమని తెలిపిన డా.గడల

శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో నేటి నుంచి తలపెట్టిన గడప గడపకు గడల కార్యక్రమం వాయిదా వేసినట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు ప్రకటించారు. అధిక వర్షాల పరిస్థితుల దృష్ట్యా ఈ నెల 22వ తేదీన, కొత్తగూడెం పట్టణం లోని 24 వార్డ్ నుండి ప్రారంభం కావాల్సి ఉన్న గడప గడపకు గడల కార్యక్రమం వాయిదా వేశామని, కార్యక్రమ పునః ప్రారంభ వివరాలు అతి త్వరలో తెలియజేయబడునని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ వారి సామాజిక, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటూ వారి కుటుంబానికి ఓ పెద్దకొడుకులా నేనున్నానంటూ భరోసా ఇవ్వనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డా. జీఎస్ ఆర్ ట్రస్ట్ పేరిట అనేక సంక్షేమ కార్యక్రమాలతో గడల శ్రీనివాసరావు ఇప్పటికే ప్రజలలో అత్యధిక ప్రాధాన్యత పొందారు. త్వరలో ప్రారంభం కానున్న గడప గడపకు గడల కార్యక్రమాన్ని ఆధరించాలని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా కోరారు.



## గ్రామపంచాయతీ కార్మికుల

# సమస్యలను పరిష్కరించాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)



సుజాతనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు నిరసన దీక్షలో పాల్గొని గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు ప్రకటించారు. గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కపెట్టకుండా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమా నికి ప్రజలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలపాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రజల ఆరోగ్యంగా ఉంచడం కోసం తమ ప్రాణాలను సైతం పణం గా పెట్టి చేసి పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి శ్రమను గౌరవించ కుండా కనీస వేతనం ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటుంద న్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సఫాయి కార్మికునికి సలాం అంటున్నాడే తప్ప సఫాయి అన్నకు జీతాలు మాత్రం పెంచడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చలకు ఆహ్వానించి, వెంటనే వాటి పరిష్కారం కోసం చొరవ చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ గడ్డం లక్ష్మణ్ రావు, చిమట నాగేశ్వరరావు, ఉబ్బనపల్లి శ్రీనివాసరావు, అఖిల పక్ష సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# నామా ఆతిథ్యం మరువలేం..

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్

- ఢిల్లీ విహారయాత్రలో ఎన్నో నేర్చుకున్నాం
- ఎంపీ నామా తన సొంత ఖర్చులతో చారిత్రాత్మక ప్రదేశాలను చూపించడం హర్షించతగ్గ విషయం
- హ్యాట్రిక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచనలు..
- రాబోయే ఎన్నికల్లో వర్గ విభేదాలు విడనాడి అందరిని కలుపుకొని పోవాలని హితవు..
- విజ్ఞాన యాత్రలో తమతో కలిసి నడిచిన ఎంపి నామాకు ప్రత్యేక ధన్యవాదాలు..

**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**


సామజికసేవా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులకు భిన్నంగా ఉండే ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు తన సొంత ఖర్చులతో ఢిల్లీ యాత్రకు తీసుకెళ్ళి చారిత్రాత్మక ప్రదేశాలను చూపించడం, ఆయన





ఇచ్చిన ఆతిథ్యం మరువలేమని, ఢిల్లీ విహారయాత్రలో ఎన్నో నేర్చుకున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను ఢిల్లీ విహారయాత్రకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సయ్యద్ రసూల్ మాట్లాడుతూ.. ఎంపీ నామా తన సొంత ఖర్చులతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, పార్టీ నాయకులను ఢిల్లీ యాత్రకు తీసుకెళ్ళి చారిత్రాత్మక ప్రదేశాలను చూపించడం హర్షించతగ్గ విషయమన్నారు. అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఎంపీ నామా నాగశ్వరరావు ఢిల్లీ యాత్రలో తానే దగ్గరుండి మరి రాష్ట్రపతి భవన్ మ్యూజియం, పార్లమెంటు కేంద్ర గ్రంథాలయంలోని అంబేద్కర్ రాజ్యాంగ పుస్తకాలు చూపించి అక్కడి చరిత్రను వివరించారని తెలిపారు. అనంతరం తన స్వగృహంలో ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అందరికి ఆప్యాయంగా తానే స్వయంగా వడ్డించారని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ తెలిపారు. ఢిల్లీలోని చారిత్రాత్మక ప్రదేశాలైన లోటస్ టెంపుల్, కాళీమాత గుడిని, చారిత్రాత్మక కట్టడాలైన తాజ్ మహల్, ఎర్ర కోట, కుతుబ్మినార్, అక్షరధామం, వెస్టన్ కోర్టు, గురుద్వార్, జమా మజీద్, చాందిని బజార్, జంతర్ మంతర్, బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించినట్టు రసూల్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వర్గ విభేదాలు విడనాడి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా అందరిని సమన్వయం చేసుకుపోవాలని, మరోసారి సీఎం కేసీఆర్ మరోసారి రాష్ట్ర సీఎం అయ్యి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు అందరిని కలుపుకొని పోవాలని ఎంపీ నామా నాగేశ్వరరావు తమకు సూచించారన్నారు. తన స్వంత ఖర్చులతో తమను డిల్లీకి పిలిచి ఆతిద్యం ఇచ్చి, పార్లమెంట్ సభ్యులనే భావాన్ని పక్కన పెట్టి విజ్ఞాన యాత్రలో తమతో కలిసి నడిచి, పార్టీ పటిష్టత కోసం తమతో సమావేశం అయిన ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుకు జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సయ్యద్ రసూల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన బాటలో నడిచి పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలిపారు.





# అతిథి అధ్యాపకులను కొనసాగించాలి

- లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం
- ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌నీ భర్తరఫ్ చేయాలి
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తుడుం ప్రవీణ్ డిమాండ్.
- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి



**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులను కొనసాగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిటల్ ని వెంటనే రాష్ట్రప్రభుత్వం భర్తరఫ్ చేయాలని, తొలగించిన గెస్ట్ అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం ప్రవీణ్‌లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ అధ్యాపకులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఖమ్మం కలెక్టరేట్ సముదాయంలో ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబుకి డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం జరిగిన డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను అర్ధాంతరంగా విద్యాసంస్థల మధ్యలో వారిని తొలగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదని, ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పైన గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో క్లాసులు జరగడం లేదని, గెస్ట్ అధ్యాపకులకు రెన్యువల్ ఆర్డర్ రాకపోయినా గత రెండు నెలల నుంచి కళాశాలలో విద్యార్థుల్ని అడ్మిషన్లు చేర్పిస్తూ క్లాసులు తీసుకుంటూ జీతాలు సంవత్సరాల తరబడి ఆపిన పేద విద్యార్థుల కోసం వారు కృషి చేస్తున్నారని వారన్నారు. అలాంటివారిని ఇలా మధ్యంతరంగా ఇంటర్మీడియట్ కమిషనర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని వారిని తొలగించి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం అనేది ఆధ్యాపకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, జీవో నెంబర్ 1465 ప్రకారం ఏ ఉద్యోగిని అయినా అర్ధాంతరంగా మధ్యలో తీసివేయడం అనేది లేదని, అయినా కమిషనర్ పాతవారిని కొనసాగించాలనే ఆలోచన చేయకుండా వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం సరైంది కాదని వారు తెలిపారు.

వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1654 మంది గెస్ట్ అధ్యాపకుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా లెక్చరర్ పోస్టుల్ని క్రియేట్ చేసి కొత్తవారికి కూడా అవకాశం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. ఇలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ అధ్యాపకుల జీవితాలతో ఆడుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిటల్‌ని వెంటనే భర్తరఫ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నీ వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు షేక్.పర్వీన్, గడ్డం.విజయ్ ఎర్ర.సాయి, కొచ్చర్ల.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటల నుండి ఏర్పాటు
- వైద్య సేవలు అందించనున్న హైదరాబాద్‌కు చెందిన డా.విశ్వనాధ మహర్షి
- కొత్తగూడెం, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంతరావు



**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేధ వైద్య శిభిరాలను నిర్వర్తిస్తున్నది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేధ" హైదరాబాద్ వారి సౌజన్యంతో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేధ శిబిరాన్ని ఆదివారము, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు గల స్టేజ్ వద్ద నిర్వహించబడునని జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన డా.విశ్వనాధ మహర్షి( ఫోన్ నెం: 9849574706)చే ఈ ఉచిత ఆయుర్వేధ మెడికల్ క్యాంప్ నిర్వహించ బడునని, డాక్టర్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేధ మందులను ఎటువంటి లాభ పేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కొత్తగూడెం, పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేధ శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు కోరారు.

# మహిళలకు రక్షణేది ?

- మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి
- మహిళల అర్ధ నగ్న ర్యాలీ పై మోడీ మౌనం
- సభ్య సమాజం తల దించుకునేలా బిజెపి విధానాలు
- మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలోని మణిపూర్ రాష్ట్రంలో మతపరమైన అల్లర్లపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని పాత కొత్తగూడెం గౌతమ్ నగర్ చౌరస్తాలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నవీన్ కొట్టే మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు గిరిజన తెగలైన మెయిటిలు, కుకిల మధ్య తలెత్తిన ఘర్షణలో హిందూ మతస్తులైన మెయిటీలు మెజారిటీ వర్గంగా, ఇతర మతాలకు చెందిన కుకీలు మైనారిటీ వర్గంగా ఉన్నారన్నారు. కుకీలు,నాగాలు కొండపై ప్రాంతంలో నివాసం ఉండేవారు. ఇక్కడ ఆర్టికల్ 371 సి అమల్లో ఉంటుంది, దీని కారణంగా అక్కడి ప్రజలు భూములు అమ్మడానికి కానీ,కొనడానికి కానీ ఏ హక్కులు ఉండవు. గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గిరిజన తెగలైన మెటీలు, వీరిని ట్రైబ్స్‌గా గుర్తించడాన్ని కుకీలు వ్యతిరేకిస్తున్నారు. ఈ కారణంగా రెండు తెగల మధ్య తలెత్తన ఘర్షణ కారణంగా మణిపూర్ రాష్ట్రంలో తలెత్తిన శాంతిభద్రతల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని



అన్నారు. అదేవిధంగా మెజారిటీ తెగకు చెందిన మెయిటీలు, మైనారిటీ తెగకు చెందిన కుకీల మహిళలను వివస్త్రాలను చేసి, మానభంగం చేసి, నడి రోడ్డుపై వీరిని నగ్నంగా ఊరేగించారు. అడ్డుగా వచ్చిన మహిళలలో ఒక తండ్రిని , మహిళ తమ్ముడిని అతి కిరాతకంగా నరికి చంపారు. మెయిటీలను కేంద్ర ప్రభుత్వమే కుకిల పైకి ఉసిగొల్పుతోందనే వార్తలు వినవస్తున్నాయి. ఈ దారుణమైన చర్యను ఖండిస్తూ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అలాగే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి మంద నాగకృష్ణ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు రామ్ చరణ్ , కొత్తగూడెం పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరద బాధితుల పునరావాస కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆద్వర్యంలో ముఖ్య అతిథి, జిల్లా కేబినెట్ ప్రెసిడెంట్ లయన్ మైనేని మోహనరావు చేతుల మీదుగా 500 పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. అనంతరం భద్రాచలం మండల అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కూడా ఆహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు బీక్కులాల్ నాయక్, నరసింహారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లయన్ షేక్ దస్తగిరి, కార్యదర్శి లగడపాటి రమేష్, కోశాధికారి చెరుకు శ్రీనివాస్, జిల్లా కేబినెట్ చైర్ పర్సన్ మన్నేం జవహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరదల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**చుంచుపల్లి మండల ఎంపీవో గుంటి సత్యనారాయణ**

**శామ్, జూలై21(కెరటం ప్రతినిధి)**



గడిచిన మూడు నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చుంచుపల్లి మండలంలోని ప్రజలు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి మండల ఎంపీవో గుంటి సత్యనారాయణ తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా రానున్న రోజుల్లో విష జ్వరాలు ప్రబలకుండా సంబంధిత వైద్యాధికారులు, పంచాయతీ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. భారీ వర్షాల కారణంగా గ్రామాలలో రైతులకు, వ్యవసాయ కూలీలకు, మత్స్యకారులకు ప్రమాదం పొంచి ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాగులు దాటే పరిస్థితుల్లో, తడిసిన కరెంటు స్థంబాల వద్ద తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకావాలని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పశువులను కానీ, మనుషులు గాని వాగులు దాటకూడదని కోరారు. గ్రామాలలోని డ్రైనేజీలను, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను తక్షణమే శుభ్రం పరిచే విధంగా గ్రామాలలో దోమలకు ఆవాసాలు లేకుండా ఇప్పటి నుండే జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.